# వార్తలు @

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

**ఆగస్టు 2021**

L V Prasad Eye Institute




ప్రారంభం, 34 సంవత్సరాల ప్రయాణం, ఆ ప్రయాణంలో అందుకున్న పురస్కారాలు మరియు గుర్తింపులు – ఎల్విపిఇఐ దేనికై నిలబడుతున్నదో, అది సృష్టించిన ప్రభావం మరియు అది కొనసాగించాలని కోరుకుంటున్న మార్గాన్ని ఈ విడియో సంక్షిప్తరీకరిస్తుంది. ఎల్విపిఇఐ కథ మరియు ఒక సంరక్షణా సంస్థగా అది ఎలాగ అభివృద్ధిచెందిందో తెలుసుకోవడానికి ఈ విడియో చూడండి.

## వార్తలు



### భారత ఉపరాష్ట్రపతి ఎల్విపిఇఐ సందర్శన

భారత ఉపరాష్ట్రపతి, శ్రీ ఎం వెంకయ్యనాయుడు ఎల్విపిఇఐ కల్లం అంజిరెడ్డి ప్రాంగణాన్ని సందర్శించి, బృందంతో సంభాషించారు. వివిధ కంటి స్థితుల చికిత్సలో తాజా పురోగతులు మరియు మయోపియా (పిల్లలు మరియు యుక్తవయస్కులలో సాధారణంగా కనిపించే సమీప దృష్టి) గురించి వారు ఆయనకు వివరించారు. డా గుళ్ళపల్లి ఎన్ రావు మరియు డా ప్రశాంత్ గర్గ్ ఎల్విపిఇఐ పుస్తకం 'సో దట్ ఆల్ మే సీ' ఆయనకు బహూకరించారు.





### అద్భుతమైన 15 సంవత్సరాలు – ఎల్విపిఇఐ భువనేశ్వర్ మరియు విశాఖపట్నం

జూలై నెలలో భువనేశ్వర్‌లోని మిథు తుల్సి ఛన్రాయ్ ప్రాంగణం మరియు విశాఖపట్టణంలోని జిఎంఆర్ వరలక్ష్మి ప్రాంగణం అద్భుతమైన 15 సంవత్సరాలను పూర్తిచేసుకున్నాయి. ఇప్పటివరకూ భువనేశ్వర్ ప్రాంగణంలో 14,97,943 ఔట్ పేషంట్లకు పరీక్షలు, 1,63,406 శస్త్రచికిత్సలు చేసారు. విశాఖపట్టణం ప్రాంగణంలో 12,83,585 ఔట్ పేషంట్లకు పరీక్షలు, 1,49,458 శస్త్రచికిత్సలు చేసారు. దీనిని సాధ్యంచేసిన మా దాతలకు, మద్దతుదార్లకు మరియు రోగులకు హృదయపూర్వక ధన్యవాదాలు.

### గిరిజన ఒడిషా కంటి వ్యాధి అధ్యయనం



భారత ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ నిధులు సమకూర్చిన గిరిజన ఒడిషా కంటి వ్యాధి అధ్యయనం ఎస్‌సి & ఎస్‌టి రిసెర్చ్ అండ్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ (ఎస్‌సిఎస్‌టిఆర్‌టిఐ) మరియు ఒడిషా పివిటిజి ఎంపవర్‌మెంట్ & లైవ్లిహుడ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం (ఒపిఈఎల్‌ఐపి) సహకారంతో ఎల్విపిఇఐ చేపట్టిన ఒక పరిశోధనా ప్రాజెక్ట్. రాబోయే మూడునెలలలో అన్ని రకాల కంటి రుగ్మతల త్వరిత నిర్ధారణ మరియు చికిత్సకొరకు రాయగడ ఛటికోన గ్రామంలోని దొంగ్రియా కొండ్ గిరిజన సమాజంలోని 2600 ఇళ్ళల్లో కంటిపరీక్షలు చేస్తారు. రాయగడ కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ సరోజ్ కుమార్ మిశ్రా ఓఏఎస్ (ఎస్‌ఏజి) ప్రాజెక్ట్ ప్రారంభించారు.

### మిథు తుల్సి ఛన్రాయ్ ప్రాంగణం, భువనేశ్వర్‌లో నూతన సేవలు



హేమంత కుమారి అడ్వాన్స్డ్ ఆక్యులర్ ట్రామా సెంటర్, సౌజన్యం – శ్రీ తరిణి ప్రసాద్ మొహంతి (ఆయన తల్లి స్మృతిలో): ఒడిషా మరియు సమీప రాష్ట్రాలలోని రోగులకు సమగ్ర నేత్ర సంబంధిత ట్రామా సంరక్షణ అందించడానికి అంకితమైన కేంద్రాన్ని భువనేశ్వర్ పురపాలక సంఘం కమీషనర్ శ్రీ సంజయ్ కుమార్ సింగ్, ఐఏఎస్ ప్రారంభించారు.



ఆధునిక మాలెక్యులర్ మ్యుకోర్‌మైకోసిస్ ప్రయోగశాల, సౌజన్యం – ఎంజిఎం ఫౌండేషన్: మ్యుకోర్‌మైకోసిస్ (బ్లాక్ ఫంగస్) పరిశోధన మరియు నిర్వహణకు అంకితమైన కేంద్రాన్ని శ్రీ పంకజ్ లోచన్ మొహంతి మరియు శ్రీ పద్మ లోచన్ మొహంతితో కలిసి ఎంజిఎం ఫౌండేషన్ డైరెక్టర్ శ్రీమతి సబితా మొహంతి ప్రారంభించారు.

## ఆరు నెలలలో మొట్టమొదటిసారిగా నేను స్టెరాయిడ్లు తీసుకోలేదు



1990 తొలి సంవత్సరాలలో ఒక ఉదయం ఒక కన్నులో అంధత్వమనే ఆఘాతంతో మేల్కొనడంతో మొదలుపెట్టి యూవైటిస్, తర్వాత గ్లకోమానుంచి పునరావృతమవుతున్న కంటి ఒత్తిడిలో వచ్చిన చిక్కులతో పోరాడటమనే సుదీర్ఘ మరియు కఠిన ప్రయాణంలో మొట్టమొదటిసారిగా రోనితా డానియల్ ఆరునెలలపాటు స్టెరాయిడ్లు లేకుండా ఉన్నారు. ఆమెకు ఇప్పుడు చాలా మెరుగ్గా మరియు తేలికగా అనిపిస్తున్నది. దీని ఘనతను ఆమె డా సౌమ్యవ బసుకి ఇస్తున్నారు. ఆమె మాటలలో: "దీర్ఘకాల కంటి రుగ్మతలను నయంచేయడానికి లోతైన జ్ఞానం మరియు అనుభవం కలిగిన ఒక మృదుభాషిణి మరియు ఓర్పుగల యూవైటిస్ నిపుణురాలు". ఈ బ్లాగులో తన అనుభవాన్ని మరియు డా బసుపట్ల ఆమె కృతజ్ఞతా భావాన్ని ఆమె అందంగా వ్యక్తీకరించారు. [Know more]

## పురస్కారాలు మరియు గౌరవాలు



**డా మొహమ్మద్ జావేద్ అలీ:** బ్రిటిష్ అండ్ యూరోపియన్ సొసైటీస్ ఆఫ్ ఆఫ్థాల్మిక్ ప్లాస్టిక్స్ అండ్ రీకన్‌స్ట్రక్టివ్ సర్జరీ అధికారిక జర్నల్ 'ఆర్బిట్'కు 'అసిస్టెంట్ ఎడిటర్'గా నియమితులయ్యారు. ఇంతకు పూర్వం ఆయన అదే జర్నల్ సంపాదకవర్గ సభ్యులుగా ఉన్నారు.




**డా రష్మి కృష్ణమూర్తి:** 9వ ప్రపంచ గ్లకోమా ఈ–కాంగ్రెస్ 2021 ఫిలిం ఫెస్టివల్‌లో 3వ బహుమతి పొందారు.



**డా శిరీషా సెంథిల్:** ఫ్రాన్టియర్స్ ఇన్ ఆప్తల్మాలజీ 'గ్లకోమా విభాగం' సంపాదక వర్గానికి 'అసోసియేట్ ఎడిటర్'గా నియమితులయ్యారు.

## గౌరవం, సత్కారం మరియు ఆర్థిక స్వాతంత్ర్యం

నైరాశ్యం మరియు బలహీనమైన జీవన నాణ్యతతో పోరాడుతున్న దృష్టిలోపమున్న వ్యక్తులను శక్తివంతం చేయడానికి మరియు వారు తమ పూర్తి సామర్థ్యాన్ని సాధించడానికి వీలు కల్పించడం ఎల్విపిఇఐ ఇన్‌స్టిట్యూట్ ఫర్ విజన్ రీహాబిలిటేషన్ నిరంతర ప్రయత్నం. వారిని ఉపాధికై సిద్ధపరచడానికి కౌన్సిలింగ్ ఇవ్వడంనుంచి యజమానులను చైతన్యవంతం చేయడంవరకూ బృందానికి ఒక సంపూర్ణమైన విధానం ఉన్నది. వారి సమిష్టి మరియు అంకిత కృషి ఫలితంగా ఇప్పటివరకూ 300 మందికి స్వయం ఉపాధి మరియు ఉద్యోగ నియామకం జరిగింది. ఈ జూలైలో నెలకు 50,000 రూపాయలవరకూ జీతంతో అత్యధిక నియామకాలు జరిగాయి. ఆంథోనీ లియో రాజ్ ఒక సాఫ్ట్‌వేర్ ట్రైనర్ అవాలని ఆకాంక్షించారు. కానీ, రెటీనా వేర్పడంతో చూపుపోవడం అతని కలను చిన్నాభిన్నం చేసింది. అతను పొందిన శిక్షణ మరియు కౌన్సిలింగ్ అతని ఆత్మవిశ్వాసం తిరిగి పొందడంలో సహాయపడటమే కాకుండా, ఉస్మానియా విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి బృందంలో ఒక ఉద్యోగం పొందేటట్లుకూడా చేసింది. రామలక్ష్మికి ఒక కన్నులో చూపు ఉండేది. లాక్‌డౌన్ సమయంలో ఆమె ఉద్యోగం పోయింది, ఆమె రోజువారీ జీవనానికి ముప్పు కలిగింది. ఆమెకు కిరాణాకొరకు మద్దతు మరియు కంప్యూటర్ శిక్షణ పొందటానికి ప్రయాణభత్యం కూడా ఇవ్వబడింది. ఇటీవల ఎస్సెన్స్ ఇన్ఫో సర్వీస్ ప్రై లి.లో ఉద్యోగం వచ్చినప్పుడు ఆమె సంతోషానికి అవధులు లేవు. కొలకత్తాకు చెందిన అభిషేక్ కుమార్ సింగ్ 2018 నుంచి గ్లకోమాతో పోరాడుతున్నారు. ఆయన టెలీరీహాబిలిటేషన్ ద్వారా శిక్షణ పొందారు, ఆర్ కె ఇన్ఫో–సిస్టమ్స్‌లో టెలీకాలర్‌గా నియమించబడినప్పుడు ఎంతో సంతోషించారు. ఈ నెల మా ఉపయోక్తలు నియమితులైన ఇతర ప్రముఖ కంపెనీలలో కొన్ని: డెలాయిట్, కెనరా బ్యాంక్ మరియు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్.



ది స్టాండర్డ్ ఛార్టర్డ్–ఎల్విపిఇఐ అకాడమీ ఫర్ ఐ కేర్ ఎడ్యుకేషన్ ఒక మెరుగైన వర్తమానం మరియు ఉజ్వల భవిష్యత్తుకొరకు యువతకు విద్య మరియు సాధికారతను ఇవ్వడానికి కట్టుబడి ఉన్నది. మా ట్రెయినీలు తమ ఆకాంక్షలు మరియు కలలగురించి మాట్లాడటం వినండి.

### మా దాతలకు ధన్యవాదాలు

మా దాతలందరికీ ధన్యవాదాలు. ఈ నెల తమ మద్దతును అందించిన దాతల జాబితా చూడటానికి ఇక్కడ **క్లిక్ చెయ్యండి**.



సోదరులు సుప్రీత్ మరియు సుధీత్ పడకంటి నివారించగల దృష్టి హానికి వ్యతిరేకంగా మా పోరాటంలో మాతో చేరారు మరియు స్టీవెన్స్–జాన్సన్ సింద్రోం (ఎస్‌జెఎస్)లో పరిశోధనకై 3.5 లక్షలు విరాళం ఇవ్వడంద్వారా తమ మద్దతును అందించారు. ఇంత చక్కటి స్పందనకు ఈ యువ సోదరులకు మా ధన్యవాదాలు. వారి విజయాన్ని కోరుకుంటున్నాము. [Know more]

### విరాళం ఇవ్వండి – ఇక్కడ క్లిక్ చెయ్యండి

చూపును రక్షించండి, పన్ను ఆదాచేయండి

దృష్టిని అంతంచేసే కంటి సమస్యల రంగంలో పరిశోధనకు మద్దతునివ్వండి.
ఎల్విపిఇఐ హైదరాబాద్ ఐ రిసర్చ్ ఫౌండేషన్‌కు ఇచ్చిన విరాళాలకు 100% పన్ను రాయితీ పొందండి.